కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తోంది


సమావేశంలో మాట్లాడుతున్న విద్యార్థి నేతలు

లాలాపేట: విద్యార్థి, నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న మోసాలను తిప్పికొట్టాలనీ బీఆర్‌ఎస్వీ సికింద్రాబాద్ నాయకుడు యాదా కాంత్రి అన్నారు. ఈ మేరకు గురువారం తార్నాకలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ బీఆర్‌ఎస్వీ విద్యార్థి సమస్యలపై అలుపెరుగనీ పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. విద్యార్థులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ నవీన్ నాయుడు, సతీష్‌రెడ్డి, ప్రశాంత్ వర్ధన్, అభి ముదిరాజ్, నరేష్ తదితరులున్నారు.

జేఎస్‌టీ శాయికి సన్మానం


జేఎస్‌టీ శాయిని సన్మానిస్తున్న ఒంగోలు జిల్లా ప్రతినిధులు

సనత్‌నగర్: సామాజిక, సాంస్కృతిక, సేవా రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న మోడల్‌కాలనీ ఉపాధ్యక్షుడు, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ సర్కిల్ ఆసరా కమిటీ ఉపాధ్యక్షుడు జేఎస్‌టీ శాయిని ఒంగోలు జిల్లా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. మోడల్‌కాలనీ వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతినిధులు వాసు, ఉమామహేశ్వరప్రసాద్, రాంచందర్‌రావు, భుజంగరావు, రామకృష్ణ తదితరులు పాల్గొని జేఎస్‌టీ శాయి చేస్తున్న సేవలను కొనియాడారు.

చెత్త తరలింపు ట్రాలీల అందజేత


చెత్త తరలింపు ట్రాలీలను అందజేస్తున్న జెక్‌కాలనీ ప్రతినిధులు

సనత్‌నగర్: ఎవరో వస్తారు..ఏదో చేస్తారు..అని వేచిచూడకుండా తమ కాలనీని తామే స్వచ్ఛ కాలనీగా తీర్చిదిద్దుకునే క్రమంలో జెక్‌కాలనీ ప్రతినిధులు ముందుకువచ్చారు. శానిటేషన్ సిబ్బంది ఊడ్చిన చెత్తను తరలించేందుకు సరైన సాధనాలు లేక ఆ చెత్త అలాగే ఉండిపోతోంది. దీంతో కాలనీలో తరచూ శానిటేషన్ సమస్య ఉత్పన్నమవుతోంది. ఈ క్రమంలో జెక్‌కాలనీ ప్రతినిధులు సొంతంగా తలోకొంత వెచ్చించి తామే చెత్త తరలింపు ట్రాలీలను సమకూర్చారు. రెండు ట్రై సైకిళ్లు, నాలుగు వీల్ బారోస్‌ను గురువారం కాలనీ మూడో వీధిలో జరిగిన కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులకు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంఓహెచ్ జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఓఎస్‌డీ వేణుగోపాల్‌రావు, జెక్‌కాలనీ ఫెడరేషన్ అధ్యక్షుడు మల్లు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రాజేశేఖర్ చందు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వేడుకలు


విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న బ్రిగేడియర్ శైలేంద్ర సింగ్

రసూల్‌పురా: పికెట్ కేంద్రీయ విద్యాలయ సంఘటన్‌లో రాష్ట్రీయ ఏక్తా పర్వ్ ముగింపు వేడుకలు బుధవారం రాత్రి జరిగాయి. ఈ కార్యక్రమానికి ఏటీసీ కమాండెంట్, బ్రిగేడియర్ శైలేంద్ర సింగ్, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ రీజినల్ అసిస్టెంట్ కమిషనర్ పి. అనురాధ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ రూపిందర్ సింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం


ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

సనత్‌నగర్: ప్రపంచ డయాబెటిక్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ప్యారడైజ్ ఆధ్వర్యంలో గురువారం బన్సీలాల్‌పేటలో ఉచిత డయాబెటిక్, నేత్ర పరీక్షలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ 320హెచ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మనోహర్‌రెడ్డి, జోనల్ చైర్మన్ మారం సుబ్రమణ్యం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ ప్యారడైజ్ అధ్యక్షుడు సారెపల్లి గణేష్ పద్మశాలి సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు గణేష్‌తో పాటు ప్రతినిధులు సుమన్, హేమంత్‌కుమార్, కమలాకర్, చంద్రమోహన్, ప్రకాష్, స్థానిక బీఆర్‌ఎస్ నేతలు లక్ష్మీపతి, ప్రేమ్‌కుమార్, వెంకటేషన్‌రాజు, సీమా, సాయి తదితరులు పాల్గొన్నారు.

చెరువు తూముపై వెలిసిన నిర్మాణాలను తొలగించాలి

లాలాపేట: తార్నాకలోని ఎర్రకుంట చెరువు తూమును ఆక్రమించి దానిపై చేపట్టిన నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని చెరువుల పరిరక్షణ సమితి కన్వీనర్ కొమ్మగల్ల వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తార్నాక, నాచారం ఎర్రకుంట చెరువు, పటేల్ చెరువు, ఉప్పల్ చెరువు భూములు బఫర్ జోన్లలో, ఎఫ్‌టిఎల్‌లో పెద్ద ఎత్తున అక్రమణ జరిగాయన్నారు. ఈ చెరువులు నిజాం కాలంలో గొలుసుకట్టు చెరువులుగా పేర్కొన్నారు. ఆనాడు శివారు గ్రామాల ప్రజలకు తాగునీరు, సాగు నీరు అందించాయని తెలియజేశారు. అవి నేడు కబ్జా కోరల్లో చిక్కుకుని మురికి గుంటలుగా మారాయని ఆవేధన వ్యక్తం చేశారు.

వదిన వేధింపులతోనే..

డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య కేసును ఛేదించిన పోలీసులు

- వదినకు వేరే యువకుడితో వివాహేతర సంబంధం
- ఈ విషయం ఆడపడుచుకు తెలియడంతో వేధింపులు
- మృతురాలి ఫోన్‌కు బెదిరింపు మెసేజులు
- ఇద్దరు నిందితులు అరెస్టు

సనత్‌నగర్: వదిన అంటే అమ్మ తరువాత అమ్మ అంటారు.. అయితే ఈ వదిన మాత్రం తన ఆడపడుచు ఆత్మహత్యకు కారణమైంది. ఆమెను సూటిపోటి మాటలతో వేధించి బలవన్మరణానికి పాల్పడేలా ప్రేరేపించింది. సొంత అన్న భార్యే ఓ విద్యార్థినిని మానసికంగా వేధింపులకు గురిచేయడంతో ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఈ సంఘటనకు సంబంధించి బేగంపేట పోలీసులు తెలిపిన మేరకు..

రసూల్‌పురా ఇందిరమ్మనగర్‌కు చెందిన గుంజరి విఠల్ కుమార్తె స్రవంతి ఈ నెల 11న ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అయితే పొరుగున ఉండే యువకుడు వేధింపులకు గురిచేయడం వల్లే తన కుమార్తె ఆత్మహత్య చేసుకుందని తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు .. స్రవంతి ఫోన్ మెసేజ్‌లతో కూడిన సంభాషణ ఆధారంగా గురువారం ఉదయం యూసుఫ్‌గూడ రహమత్‌నగర్‌లో నివాసం ఉండే నవీన్‌కుమార్ అనే యువకుడిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించి విచారించారు. అయితే ఆత్మహత్య చేసుకున్న స్రవంతి వదినకు (సొంత అన్న భార్య) వివాహానికి ముందు నవీన్‌కుమార్‌తో వివాహేతర సంబంధం ఉంది. పెళ్లి తర్వాత ఏడాది కాలంగా దూరంగా ఉన్న నవీన్‌కుమార్ మళ్లీ ఆమెను కలవడం మొదలుపెట్టాడు. ఈ విషయం స్రవంతికి తెలిసింది. నవీన్‌తో తనకున్న సంబంధం ఎక్కడ బయటపడుతుందోనని స్రవంతికి కూడా వేరే వారితో అక్రమ సంబంధం అంటగట్టాలని వదిన ప్లాన్ వేసింది. ఈ క్రమంలోనే వారి ఇంటి పక్కనే ఉండే సురేష్‌తో నీకు సంబంధం ఉంది కదా..చెప్పు అంటూ సూటిపోటి మాటలతో స్రవంతిని వేధించసాగింది. సురేష్‌ను తాను ఒక సోదరుడిగా భావిస్తున్నానని, ఇది కరెక్ట్ కాదని తన వదినతో ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఇంట్లో ఎవరూ లేని సమయంలో స్రవంతిని మానసిక క్షోభకు గురిచేస్తుండేది.


స్రవంతి (ఫైల్)

ప్రియుడి సాయం తీసుకొని..

ఈ విషయంలో వదిన.. నవీన్‌కుమార్ సహాయం తీసుకోవాలని నిర్ణయానికి వచ్చింది. అతనితో స్రవంతి ఫోన్‌కు మెసేజ్‌లు పెట్టించడం మొదలుపెట్టింది. నీ బాయ్‌ఫ్రెండ్ సురేష్ తనకు తెలుసునని, మీ మధ్య ఉన్న సంబంధం బయటపెట్టకుండా ఉండాలంటే డబ్బు ఇవ్వాలని నవీన్‌తో డబ్బులు డిమాండ్ చేయించింది. ఇలా రకరకాలుగా సొంత వదినే వేధింపులకు గురిచేయడంతో మానసిక క్షోభను అనుభవించిన స్రవంతి ఉరేసుకుని ఈనెల 11న ఆత్మహత్య చేసుకుంది. విచారణలో వదిన, నవీన్ కుమార్ నిందితులని తేలడంతో ఇద్దరినీ పోలీసులు అరెస్టు చేశారు. ఇదిలా ఉండగా తన కూతురి చావుకు తన సొంత కోడలే కారణమైందని తెలుసుకున్న తండ్రి షాక్‌కు గురయ్యారు.

సీతాఫల్‌మండి విద్యాసంస్థల - భవనాన్ని నిర్మించండి

మంత్రికి లష్కర్ సాధన సమితి వినతి

సికింద్రాబాద్: నిధుల కొరతతో నిర్మాణ దశలో ఆగిపోయిన సీతాఫల్ మండి ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని సందర్శించి, విద్యార్థులకు న్యాయం చేయాలని లష్కర్ జిల్లా సాధన సమితి ప్రతినిధులు కోరారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన సమితి సభ్యులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ సీతాఫల్ మండిలోని ప్రభుత్వ పాఠశాల స్థలంలో పాఠశాల, జూనియర్ డిగ్రీ కళాశాలల భవన సముదాయ నిర్మాణం కోసం గత ప్రభుత్వం రూ.30 కోట్లు కేటాయించినట్టు చెప్పారు. గత ఏడాది నిర్మాణం పనులు ప్రారంభించినట్టు చెప్పారు. కొత్త భవన నిర్మాణం కోసం పాత పాఠశాల భవనాలను నేలమట్టం చేసిన మీదట ప్రభుత్వం మారి నిధులు విడుదల కాకపోవడం వల్ల నిర్మాణం పనులు మధ్యలో నిలిచిపోయినట్టు చెప్పారు. స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రితో చర్చించి పాఠశాల నిర్మాణం కోసం సహకరిస్తామని హామీ ఇచ్చినట్టు పవన్‌కుమార్ చెప్పారు. మంత్రిని కలిసి వినతిపత్రం అందించిన వారిలో లష్కర్ జిల్లా సాధన సమితి ప్రధాన కార్యదర్శి సాదం బాల్‌రాజ్‌యాదవ్, ప్రతినిధులు జగదీష్ గౌడ్, సునీల్ ముదిరాజ్, శైలేందర్, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణ ముదిరాజ్ పాల్గొన్నారు.


మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న లష్కర్ సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్ గౌడ్

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

ఎమ్మెల్యే శ్రీగణేష్

రసూల్‌పురా: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు ఇతర అంశాల్లో రాణించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సూచించారు. తిరుమలగిరి లాల్‌బజార్ ప్రభుత్వ బాలుర, బాలికల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన బాలల దినోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టమని అందుకే ఆయనను చాచా నెహ్రూ అని పిలుచుకునే వారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ పాఠశాల్లో చదువుకుంటున్న విద్యార్థుల్లో విద్యను ప్రోత్స హించేందుకు సీఎం రేవంత్ రెడ్డి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. కార్యక్ర మంలో పాఠశాల హెచ్‌ఎం రమణమూర్తి, ఉపాధ్యాయులు స్థానిక నేతలు మురళి ముదిరాజ్, అజయ్‌కుమార్ వార్డు మహిళ అధ్యక్షురాలు భవాని విద్యార్థులు పాల్గొన్నారు.


తిరుమలగిరి బాలుర పాఠశాల్లో విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

ఆర్థిక సాయం అందజేత


బాధితుడు మల్లికార్జున్‌కు ఆర్థిక సహాయం అందజేస్తున్న స్కైలాబ్‌యాదవ్

సనత్‌నగర్: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో షాపు దగ్ధమై నష్టపోయిన బాధిత కుటుంబానికి బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు తలసాని స్కైలాబ్‌యాదవ్ అండగా నిలిచారు. మోండా మార్కెట్‌లో బుధవారం రాత్రి షార్ట్ సర్క్యూట్ జరిగి శ్రీలక్ష్మీ పూజా సామగ్రి స్టోర్ దగ్ధమైంది. ప్రమాదం విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆదేశాల మేరకు మోండా డివిజన్‌కు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ సోదరుడు స్కైలాబ్ యాదవ్ గురువారం ప్రమాదం జరిగిన షాపు వద్దకు చేరుకుని ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితుడు మల్లికార్జున్‌ను పరామర్శించి రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్‌ఐ ఆదిల్ సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. విద్యుత్ అధికారులు ఏడీఈ దుర్గాప్రసాద్, ఏఈ వరలక్ష్మీలు ప్రమాదంపై ఆరా తీశారు. తలసాని స్కైలాబ్‌యాదవ్ వెంట బన్సీలాల్‌పేట బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వెంకటేషన్‌రాజు, మోండా డివిజన్ నాయకులు మహేందర్, హమీద్, దాస్ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

సనత్‌నగర్: ఎర్రగడ్డ రైతుబజార్‌లో (కిలో.. రూపాయల్లో...) టమాటా.15, నల్లవంకాయ 18, పొడుగు వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 50, బజ్జీమిర్చి 23, క్యాప్సికమ్ 65, పచ్చకాకర 35, పందిరి బీర 45, క్యాబేజీ 21, క్యారెట్ 28, దొండ 18, గుండుబీన్స్ 50, గింజ చిక్కుడు 50, గోకరకాయ 28, కీర 18, దోసకాయ 15, బీట్‌రూట్ 19, ఉల్లిగడ్డ 22, ఆలుగడ్డ 32, చామగడ్డ 35, మొరంగడ్డ 21, కందగడ్డ 65, సొరకాయ 9, పొట్లకాయ 18, అరటికాయ 9, మునగకాయ 3-4, ముల్లంగి 4-5. ఈ ధరలు శుక్రవారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

నేడు కార్తీక పౌర్ణమి

సనత్‌నగర్: కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం సనత్‌నగర్ హనుమాన్ దేవాలయంలో విశేష కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఈఓ సత్యనారాయణ తెలిపారు. శివాలయంలో ఉదయం అభిషేకాలు, అనంతరం ప్రత్యేక అలంకరణ, రాత్రి 7 గంటలకు జ్వాలా తోరణం , వెంకటేశ్వరస్వామి ఆలయంలో సాయంత్రం సహస్ర దీపాలంకరణ సేవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యూత్ అధ్యక్షుడిగా శ్రీకాంత్


నియామక పత్రం అందుకుంటున్న శ్రీకాంత్‌గుప్తా..

సనత్‌నగర్: ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా వాడకట్టు శ్రీకాంత్‌గుప్తా నియమితులయ్యారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పబ్బ చంద్రశేఖర్, అడిషనల్ జనరల్ సెక్రటరీ కటకం శ్రీనివాస్‌ల సమక్షంలో టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ చేతుల మీదుగా బుధవారం ఆయన నియామకపత్రం అందుకున్నారు.

కౌండిన్య మహర్షి | జయంతిని అధికారికంగా ప్రకటించాలి

ఉస్మానియా యూనివర్సిటీ: కౌండిన్య మహర్షి జయంతి ఉత్సవాలను అధికారికంగా ప్రకటించాలని గౌడ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. గురువారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఎదుట జై గౌడ ఉద్యమ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో కౌండిన్య మహర్షి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. జై గౌడ ఉద్యమ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వట్టికూటి రామారావుగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్తీక పౌర్ణమి రోజున (నేడు) గౌడ జన దినోత్సవం జరుపుకోవడం గౌడుల ఆనవాయితీ అని జాతీయ అధ్యక్షులు రామారావుగౌడ్, సత్యంగౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమానికి జై గౌడ నేత గుండ్రాతి నారాయణగౌడ్ అధ్యక్షత వహించగా గోప అధ్యక్షులు బండి సాయన్నగౌడ్, సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్‌గౌడ్, గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ బాలగోని బాలరాజ్‌గౌడ్, కన్వీనర్లు వివిధ జిల్లాల అధ్యక్షులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

ఘనంగా బాలల దినోత్సవం

సనత్‌నగర్: బాలల దినోత్సవ వేడుకలను సనత్‌నగర్ బస్టాండ్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోట నీలిమ సూచన మేరకు బి-బ్లాక్ వైస్ ప్రెసిడెంట్ రాపోలు విజయ్‌కుమార్ (ఎలీషా), సీనియర్ నాయకురాలు ఖమర్ హమద్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో కేక్ కట్ చేసి చిన్నారులకు పంచిపెట్టారు. భారతదేశ అభివృద్ధికి బాటలు వేసిన దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరూ పనిచేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వెంకటేష్ ముదిరాజ్, ఫ్రాంక్లిన్, విజయలక్ష్మీ, గిరీష్, అశ్విని తదితరులు పాల్గొన్నారు.


బాలల దినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

ఘనంగా నెహ్రూ జయంతి

సనత్‌నగర్: చాచా నెహ్రూ జయంతి వేడుకలను గురువారం బన్సీలాల్‌పేటలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోట నీలిమ ఆదేశాల మేరకు బన్సీలాల్‌పేటలో స్థానిక నాయకులు మల్లం రమేష్, నారాయణముదిరాజ్, శ్రీనివాస్‌ముదిరాజ్, పండుగౌడ్, జగదీష్‌ల ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. మార్కండేయ, వేద ప్రకాష్, అనిత, లక్ష్మణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అమీర్‌పేట్: అమీర్‌పేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నెహ్రూ జయంతిని ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజేశ్వరి, సీనియర్ నాయకులు శంకర్‌గౌడ్, అర్పుత్ పాల్గొన్నారు.


బన్సీలాల్‌పేటలో చాచా నెహ్రూ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు..

సుజాతకు ఓయూ డాక్టరేట్



ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఫిలాసఫీ విభాగం విద్యార్థినీ సుజాతకు పీహెచ్‌డీ డాక్టరేట్ డిగ్రీ లభించింది. ఫిలాసఫీ విభాగం అధ్యాపకులు డాక్టర్ వంశీధర్ పర్యవేక్షణలో అహింసా సిద్ధాంతం మహాత్మ గాంధీ అవగాహన అనే అంశంపై పరిశోధనకు డాక్టరేట్ లభించింది.

స్టేడియం.. నిర్వహణ అధ్వానం

ప్రొ.జయశంకర్ స్టేడియంను పట్టించుకోని అధికారులు

లాలాపేట: లాలాపేటలోని ప్రొ.జయశంకర్ ఇండోర్ స్టేడియం నిర్వాహణను అధికారులు పూర్తిగా గాలికి వదేలేసారు. కనీస సౌకర్యాలు కూడా ఇక్కడ కరువయ్యాయి. తాగునీటి వసతి లేదు..ఇక బాత్ రూం, టాయిలెట్లు మరీ అధ్వానంగా ఉన్నాయి. నీటి సరఫరా చేసే నల్లాలు అసలే లేవు. వాష్ బేసిన్ వద్ద నల్లాలు లేక డ్రమ్ముల్లో నీరు పెట్టారు. ఈ అసౌకర్యాల కారణంగా స్టేడియానికి రావడానికి క్రీడాకారులు వెనకంజ వేస్తున్నారు. ఇదే అదనుగా భావించిన కొందరు ఇక్కడ ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారు. రాత్రి వేళల్లో ఇక్కడే మద్యం తాగుతున్నా పట్టించుకునే వారు లేరు. డిప్యూటీ మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న తార్నాక లాలాపేటలో ఇంతటి దుస్థితి ఏంటని స్థానికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. అసలు స్టేడియం గురించి పట్టించుకునే అధికారులు ఉన్నారా? లేరా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజక వర్గంలో ఏక్కడా లేని విధంగా లాలాపేటలో కోట్ల రూపాయలు వెచ్చించి ఇండోర్, అవుట్ డోర్ స్టేడియం నిర్మాణం చేశారు. కానీ దాని నిర్వాహణ చూసుకునే వారు లేక స్టేడియం శిథిలావస్థకు చేరుకుంది. స్టేడియంలోని గదులను జీహెచ్‌ఎంసీ స్టోర్ రూంలుగా వాడుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని స్థానికులు, క్రీడాకారులు కోరుతున్నారు.

బతుకమ్మకుంట సుందరీకరణ నిర్ణయం హర్షణీయం

కాచిగూడ: బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని బతుకమ్మ కుంటను పునర్ నిర్మించేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టడం హర్షణీయమని కాంగ్రెస్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మామిడాల రాజ్‌కిరణ్ అన్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ బతుకమ్మ కుంటలో పర్యటించి రెండు నెలల్లో పనులను చేపట్టి బతుకమ్మకుంట సుందరీకరణ పనులు చేపడతామని హామీ ఇవ్వడం హర్షణీయమని గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గత 40 ఏళ్లుగా కబ్జాలకు గురైన బతుకమ్మకుంట పైన కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు రాజీలేని పోరాటం చేశారని తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE :: RANGA REDDY DISTRICT COURT: AT L.B. NAGAR
O.S.NO: 680 of 2024

Between:
Chennoju Baburao, S/o Late C. Satyanarayana, Age: 57 Years, Occ: Business, R/O of H. No.16-2-752/121 C 46, S B H Colony, Saidabad, Hyderabad-T.S.
...PLAINTIFFS
AND
1) THE TAHSILDAR/M.R.O., Saroor Nagar Mandal, R.R. District., 2) All Concerned, 3) The Tahsildar/MRO Charminar Mandal, Hyderabad, 4) The Tahsildar / MRO Amberpet Mandal, Hyderabad, 5) The Tahsildar/MRO Marredpally Mandal, Secunderabad, 6) The Tahsildar/MRO Hayathnagar Mandal, R.R. District.
...DEFENDATNS

NOTICE

To, ALL CONCERNED
Sir/Madam,
Whereas Plaintiff has instituted a suit for Declaration, declare the plaintiff has only legal heir and successor of deceased, Chennoji Satyanarayana and absolute owner of suit schedule properties, you are hereby directed to appear in this court in person or through counsel to answer all material questions relating to the suit on 11-12-2024 at 10.30 am to answer the claim.
Take notice that in default of your appearance on the day before mentioned, you will be placed ex-party and the suit will be heard and determined in your absence.

SCHEDULE OF PROPERTY
SCHEDULE-E : All that 1 /3rd share in plot No. 81, forming part of Sy. No's. 13, 14, 15A, 16, 17A &181. Admeasuring 333 Sq. Yards, Equivalent to 278.38 Sq. meters, situate in the layout of SANGIVAIAH NAGAR Co-Op Housing Building Society at CHANDULAL BOWLI, Secunderabad Cantonment and bounded by : North : Plot no: 80, South : Plot no: 82, East : Service land and Plot no: 75 and 76, West : 30' wide road.
(By Order of the Court)
Sd/- M/s. SARAF ANURADHA, Advocate
Off: 16-2-701/D/1, Kalanilayam, 2nd Floor, Palton, Malakpet, Hyderabad - TS
Mobile 9849471622
e-mail: sarafanuradha27@gmail.com

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE :: RANGA REDDY DISTRICT COURT: AT L.B. NAGAR
O.S.NO: 681 of 2024

Between:
Chennoju Babu @ Chitti Babu Rao, S/o Late Chennoju @ Chennoj Yadagiri, Age: 54 Years Occ: Business, R/O of H.No 16-2-740/47 Kalyan Nagar Gaddiannaram Hyderabad-T.S.
...PLAINTIFFS
AND
1) THE TAHSILDAR/M.R.O., Saroor Nagar Mandal, R.R. District, 2) The Tahsildar/MRO Hayathnagar Mandal, R.R. District, 3) All Concerned, 4) The Tahsildar/MRO Charminar Mandal, Hyderabad, 5) The Tahsildar/MRO Amberpet Mandal, Hyderabad, 6) The Tahsildar/MRO Marredpally Mandal Secunderabad
...DEFENDANTS

NOTICE

To ALL CONCERNED
Sir/Madam,
Whereas Plaintiff has instituted a suit for Declaration, declare the plaintiff has only legal heir and successor of deceased, Chennoju @ Chenoji Yadagiri and Chennoju @ Chinnoji Sugunamma and absolute owner of suit schedule properties, you are hereby directed to appear in this court in person or through counsel to answer all material questions relating to the suit on 11-12-2024 at 10.30 am to answer the claim.
Take notice that in default of your appearance on the day before mentioned, you will be placed ex-party and the suit will be heard and determined in your absence.

SCHEDULE OF PROPERTY
SCHEDULE-E : All that 1/3rd share in plot No. 81, forming part of Sy. No's. 13, 14, 15A, 16, 17A &181. Admeasuring 333 Sq. Yards, Equivalent to 278.38 Sq. meters, situate in the layout of SANGIVAIAH NAGAR Co-op Housing Building Society at CHANDULAL BOWLI, Secunderabad Cantonment and bounded by : North : Plot no: 80, South : Plot no: 82, East : Service land and Plot no: 75 and 76, West : 30' wide road.
(By Order of the Court)
Sd/- M/s. SARAF ANURADHA, Advocate
Off: 16-2-701/D/1, Kalanilayam, 2nd Floor, Palton, Malakpet, Hyderabad - TS
Mobile 9849471622
e-mail: sarafanuradha27@gmail.com

అలరించిన 'తారే జమీన్ పర్'



కంటోన్మెంట్: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని రౌండ్ టేబుల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బోయిన్‌పల్లిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెక్చువల్ డిజేబులిటీస్ (నిపెడ్- దివ్యాంగ్జన్)లో 'తారే జమీన్ పర్' పేరిట నిర్వహించిన పెయింటింగ్ పోటీలకు అనూహ్య స్పందన లభించింది. నగరంలోని పలు స్వయంకృషి స్పెషల్ స్కూలు, స్వీకార్ ఉపకార్, స్ఫూర్తి స్పెషల్ స్కూలు, హెల్పింగ్ హ్యాండ్స్, శ్రీ గురు సంకల్పం, రాధా ఇన్‌స్టిట్యూట్ చైల్డ్ గైడెన్స్ సెంటర్, ప్రేరణ ఫౌండేషన్ తదితర సంస్థల నుంచి సుమారు 530 మంది దివ్యాంగులైన చిన్నారులు పాల్గొన్నారు. పలు అంశాలపై చిన్నారులు వేసిన పెయింటింగ్‌లను పరిశీలించి బహుమతులు అందజేశారు.

